ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 125 గురువారం 8-05-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 7 | వెల : 5 రూ/..




## 80 మంది ఉగ్రవాదుల్ని మట్టుబెట్టిన భారత్?

### కచ్చితంగా.. గురి తప్పకుండా...


ఎక్కడా గురి తప్పకుండా పాకిస్థాన్ ఉగ్ర స్థావరాలపైనే మన సైన్యం దాడులు చేసింది. మిలటరీ స్థావరాలు, పౌరులపై ప్రభావం చూపకుండా అత్యంత కచ్చితత్వంతో ధ్వంసం చేసింది. దాడులు చేసిన అరగంటకే సైన్యం ఈ మేరకు ప్రకటన చేసింది. అనంతరం బుధవారం మధ్యాహ్నం ఆర్మీ కార్ప్స్ సిగ్నల్స్‌కు చెందిన కల్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌తో కలిసి విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి విలేకరులకు వివరాలు వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్‌ను అమలు చేసిన తీరును వివరించారు. తొమ్మిది లక్ష్యాలపై తాము ఎందుకు గురి పెట్టాల్సి వచ్చిందో కల్నల్ సోఫియా ఖురేషీ తెలిపారు. సియాల్‌కోట్‌లోని సర్జల్, మెహమూనా జోయా స్థావరం (హిజ్బుల్), మురుడ్కేలోని మర్కజ్ తాయిబా (లష్కరే), బహావల్పూర్‌లోని మర్కజ్ సుభాన్ అల్లా (జైషే మహ్మద్), పీవోకేలోని సవాయి నాలా, ముజఫరాబాద్‌లో సైద్నా బిలాల్, కోట్లీలోని గుల్పూర్, అబ్బాస్, బింభర్‌లోని బర్నాలా శిబిరాలను ధ్వంసం చేశామని ఆమె మ్యాప్‌ల ఆధారంగా వివరించారు. సంబంధిత ప్రదేశాల చిత్రాలను విడుదల చేశారు. ఉగ్రవాద శిబిరాల్లోని ఒక శిబిరంలో ముంబై దాడులకు పాల్పడిన అజ్మల్ కసబ్, డేవిడ్ హెడ్లీ శిక్షణ పొందారని తెలిపారు. భారత్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్న జైషే, లష్కర్, హిజ్బుల్ ఉగ్రవాదులను నిర్మూలించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఉగ్ర దాడులను నిలువరించడం, భవిష్యత్తులో జరగకుండా అడ్డుకోవడం అనివార్యంగా మారిందని, అందుకే, బాధ్యతాయుతంగా, తదుపరి ఉద్రిక్తతలకు తావు లేకుండా, దెబ్బకు దెబ్బ అన్న తీరులో దాడులు చేశామని విక్రమ్ మిస్రి వివరించారు.



'చున్ చున్ కే మారేంగే (ఏరి ఏరి మరీ చంపుతాం).. 'షోలే' సినిమాలో ధర్మేంద్ర డైలాగ్ ఇది! పహల్గాం ఉగ్ర దాడికి ప్రతీకారం తీర్చుకుంటామంటూ కొద్ది రోజుల కిందట కేంద్ర హోం మంత్రి అమిత్ షా కూడా ఇదే చెప్పారు! ఆయన అన్నట్లుగానే.. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఏరి ఏరి మరీ లష్కరే తాయిబా, జైషే మహ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్ర స్థావరాలు, ప్రధాన కార్యాలయాలపై భారత సైన్యం మెరుపు దాడులు చేసింది! సరిహద్దు దాటకుండానే.. క్షిపణులు, బాంబుల వర్షం కురిపించింది! ఉగ్ర శిబిరాలు, స్థావరాలను నేలమట్టం చేసింది! కరుడుగట్టిన ఉగ్రవాది మసూద్ అజహర్‌ను మళ్లీ కోలుకోలేకుండా చావు దెబ్బ కొట్టింది! 'దాడుల్లో నేను కూడా చచ్చిపోతే బాగుండు' అని అతడు అన్నాడంటే వాటి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు! నిజానికి, బుధవారం సాయంత్రం దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ ఉంటుందని ప్రకటించారు కానీ.. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాతే అసలైన ప్రతీకారానికి శ్రీకారం చుట్టేశారు! ఈ దాడులకు భారత సైన్యం పెట్టిన పేరు 'ఆపరేషన్ సిందూర్'! పహల్గాంలో భార్యల కళ్లెదుటే భర్తలను నిర్దాక్షిణ్యంగా కాల్చి చంపి.. వారి సిందూరాలను ఉగ్రవాదులు రక్తంతో తుడిచేసిన సంగతి తెలిసిందే! తమ భర్తతోపాటు తమనూ చంపేయాలని ప్రాధేయపడితే.. 'వెళ్లి మోదీకి చెప్పుకో పో' అంటూ వదిలేశారు! అప్పట్లో చెరిగిపోయిన వారి సిందూరమే ఇప్పుడు మృత్యు క్షిపణిగా మారి ఉగ్ర స్థావరాలపై విరుచుకుపడింది! వాళ్లు వెళ్లి మోదీకి చెప్పలేదు కానీ.. మోదీ రణ గర్జన ప్రపంచమంతా ప్రతిధ్వనించింది! గతానికి భిన్నంగా వీడియోలు, ఫొటోలు, సైనిక ఫుటేజీల రూపంలో తమ ప్రతీకార దాడుల తీవ్రత ప్రపంచం మొత్తానికి తెలిసేలా భారత్ చేసింది.

- పహల్గాంకు ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్'
- పాకిస్థాన్ ఉగ్ర స్థావరాలపై భారత్ క్షిపణి దాడులు
- లష్కరే తాయిబా, జైషే మహ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ ప్రధాన కార్యాలయాలు
- సహా ఉగ్ర శిబిరాలు నేలమట్టం
- వీటిలోనే కసబ్, డేవిడ్ హెడ్లీ తదితరులకు ఉగ్ర శిక్షణ
- వాటి శిక్షణ, కమ్యూనికేషన్, మౌలిక సదుపాయాలన్నీ ధ్వంసం
- మృతుల్లో మసూద్ అజహర్ కుటుంబ సభ్యులు, అనుచరులు
- మరిన్ని దాడుల్ని అడ్డుకోవడానికే సైనిక చర్య: విక్రమ్ మిస్రీ

**న్యూఢిల్లీ, మే 7:** మతం అడిగి మరీ 26 మంది అమాయకుల ఉసురు తీసిన.. మహిళల కన్నీటి ధారకు కారణమైన పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. మారణ హోమానికి పాల్పడిన ఉగ్రవాదుల ఆయువుపట్టులపై మన సైన్యం, వాయుసేన దళాలు క్షిపణులతో విరుచుకుపడ్డాయి. ఉగ్ర శిబిరాలు, స్థావరాలు, వాటి ప్రధాన కార్యాలయాలను తుత్తునియలు చేశాయి. రెండు మూడు నిమిషాలకు ఒక దాడి చొప్పున కేవలం 25 నిమిషాల్లోనే తొమ్మిది ఉగ్ర స్థావరాలపై 24 క్షిపణులను ప్రయోగించాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్, పాకిస్థాన్‌లోని బహావల్పూర్, మురిడ్కేల్లోని లష్కరే తాయిబా, జైషే మహ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేశాయి. ఈ దాడుల్లో దాదాపు 80 మంది ఉగ్రవాదులు హతమైనట్లు రక్షణ వర్గాలు వెల్లడించాయి. మరో 70 మంది గాయపడ్డారు. మృతుల్లో కరుడు గట్టిన ఉగ్రవాది మసూద్ అజహర్ కుటుంబ సభ్యులు పది మంది సహా అతని అనుంగు అనుచరులు మరో నలుగురు ఉండడం గమనార్హం. 'ఆపరేషన్ సిందూర్' పేరిట మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత దాడులకు భారత సైన్యం శ్రీకారం చుట్టింది. దాదాపు 1.05 గంటల నుంచి 1.30 గంటల వరకూ అంటే.. 25 నిమిషాలపాటు ఈ ఆపరేషన్ కొనసాగింది. లష్కరే తాయిబా ఆత్మాహుతి బాంబర్ల కీలక శిక్షణ శిబిరమైన కోట్లీలోని అబ్బాస్ టెర్రరిస్టు క్యాంపుపై రాత్రి 1.04 గంటలకు తొలుత క్షిపణి దాడి చేసింది. ఏ సమయంలోనైనా ఇక్కడ 50 మందికిపైగా ఉగ్రవాదులు ఉంటారని చెబుతారు. ఆ వెంటనే, లష్కరే తాయిబా ప్రధాన కార్యాలయం, అతి పెద్ద ఉగ్రవాద శిక్షణ శిబిరమైన మురుడ్కేలోని స్థావరంపై 1.06 గంటల నుంచి 1.10 గంటల వరకూ వరుస దాడులు చేసి పూర్తిస్థాయిలో ధ్వంసం చేశారు. ఆ తర్వాత.. ఉగ్ర ప్రణాళికలు, శిక్షణకు కీలకమైన బహవల్పూర్‌లోని జైషే మహ్మద్ ప్రధాన కార్యాలయాన్నిబీ సరిహద్దు ఉగ్రవాద చొరబాట్లకు శిక్షణ, సహకారం అందించే సియాల్ కోట్‌లోని ఉగ్రవాద స్థావరాన్ని నేలమట్టం చేసింది. అనంతరం, ఉగ్ర శిక్షణ, ఆయుధ నిల్వ, చొరబాట్లకు కీలకమైన ముజఫరాబాద్, భింబర్‌బీ చాక్ అమ్రు, గుల్పూర్‌లోని స్థావరాలపై క్షిపణులతో విరుచుకుపడింది. చివరిగా.. సమీప భవిష్యత్తులోనూ ఉగ్రవాద దాడులు చేయకుండా నిలువరించడమే ధ్యేయంగా మురుడ్కేలోని లష్కరే తాయిబా ప్రత్యామ్నాయ స్థావరాన్ని ధ్వంసం చేసింది. సర్జాల్ జిల్లా తెహ్రా కలాన్‌లోని ఓ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జైషే మహ్మద్ తన కమ్యూనికేషన్ కేంద్రాన్ని రహస్యంగా నిర్వహిస్తోంది. అత్యంత కచ్చితత్వంతో దాడి చేసి దానిని నేలమట్టం చేసింది. జమ్ము కశ్మీరులోకి చొరబడే ఉగ్ర వాదులకు ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేసే హై ఫ్రీక్వెన్సీ కమ్యూనికేషన్ వ్యవస్థ ఇక్కడ ఉంటుంది. దాడుల్లో దానిని మొత్తాన్ని ధ్వంసం చేసింది. మిలటరీ గ్రేడ్ కమ్యూనికేషన్ పరికరాలు, లాంగ్ రేంజ్ అల్ట్రా సెట్లు, డిజిటల్ మొబైల్ రేడియోలు తదితరాలు ఎందుకూ పనికిరాకుండా పోయాయి.



## సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్ సర్వీసు మరో ఏడాది పొడిగింపు



న్యూఢిల్లీ: సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్ పదవీ కాలాన్ని మరో ఏడాది పాటు కేంద్రం పొడిగించింది. కొత్త సీబీఐ డెరెక్టర్ విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ప్రవీణ్ సూద్ పదవీకాలాన్ని మరో ఏడాది కొనసాగిం చాలని కేంద్రం నిర్ణయించింది. ఈ నియామకానికి అపాయింట్స్ కమిటీ ఆఫ్ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 1986 కర్ణాటక బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన ప్రవీణ్ సూద్ రెండేళ్ల కాలపరిమితి మే 24వ తేదీతో ముగియాల్సి ఉంది. కొత్త సీబీఐ బాస్ ఎన్నిక కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ఈ వారం మొదట్లో ఉన్నత స్థాయి కమిటీ సమావేశం జరిగింది. మోదీ నివాసంలో జరిగిన ఈ సమావేశంలో లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, సీజేఐ సంజీవ్ ఖన్నా పాల్గొన్నారు. అయితే ఈ సమావేశంలో సీబీఐ కొత్త చీఫ్ విషయంలో ఏకాభిప్రాయం కుదరలేదు. ప్రవీణ్ సూద్ 1986లో ఐపీఎస్‌లో చేరారు. 1989లో మైసూరులో అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌గా కెరీర్ ప్రారంభించారు. ఆ తర్వాత బళ్లారి, రాయచూర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌గా సేవల ందించారు. అనంతరం బంగళూరు డీసీపీగా పనిచేశారు. 1999 నుంచి మూడేళ్ల పాటు మారిషస్‌లో డిప్యుటేషన్ మీద పనిచేశారు.

## మోదీ విదేశీ పర్యటనలు వాయిదా..

### నేడు అఖిలపక్షం



ఆపరేషన్ సిందూర్ లో భాగంగా భారత్.. పాకిస్థాన్ పై యుద్ధం చేస్తున్న నేపథ్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విదేశీ పర్యటనలు వాయిదా వేసుకున్నారు. క్రొయేషియా, నెదర్లాండ్స్, నార్వే దేశాల పర్యటనను వాయిదా వేసుకున్నారని ప్రభుత్వ సీనియర్ అధికారి తెలిపారు. ఇండియా, పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌పై దాడులు చేసిన కొన్ని గంటల తర్వాత ఈ ప్రకటన వచ్చింది. ఇలా ఉండగా, భారత ప్రధాని నరేంద్రమోదీ రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి ఆపరేషన్ సిందూర్ గురించి వివరించారు. భవిష్యత్ లో తీసుకోబోతున్న చర్యలు, యుద్ధానికి సంబంధించిన కీలక సమాచారాన్ని ప్రధాని, రాష్ట్రపతికి వివరించినట్లు తెలుస్తోంది. ఇలా ఉండగా, రేపు మరోమారు అఖిలపక్షం భేటీ కాబోతోంది. యుద్ధం నేపథ్యంలో ఆపరేషన్ సిందూర్ గురించి, భవిష్యత్ లో తీసుకుంటున్న చర్యల గురించి ప్రభుత్వం విపక్షాలకు వివరించనుంది. ఆపరేషన్ సిందూర్ పై రేపు జరిగే అఖిలపక్ష సమావేశం చాలా కీలకం కానుంది. ఉదయం 11గం.లకు పార్లమెంటులో అఖిలపక్ష సమావేశం నిర్వహించనుంది కేంద్రం. ఈ భేటీలో ప్రధాని మోదీ కూడా పాల్గొనే అవకాశం కన్పిస్తోంది. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వివరాలు వెల్లడించారు. పార్లమెంట్ కాంప్లెక్స్‌లోని పార్లమెంట్ లైబ్రరీ భవనంలో అఖిలపక్ష సమావేశం జరుగుతుంది. ఆపరేషన్ సిందూర్ వివరాలు.. భారత్ పాక్ సరిహద్దుల వద్ద ఉద్రిక్తతలు, సరిహద్దు భద్రత, సైనిక సన్నద్ధత తదితర విషయాలను అఖిలపక్ష నేతలకు కేంద్రం వివరించనుంది.

## సీఎం రేవంత్‌తో స్విస్ రాయబారి భేటీ



**హైదరాబాద్, మే 6:**
సీఎం రేవంత్‌రెడ్డిని స్విట్జర్లాండ్ రాయబారి మాయా తిస్సాఫీ మంగళవారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. తిస్సాఫీ వెంట సీఎంను కలిసిన వారిలో ఎంపీ రఘువీర్, రీజనల్ పాస్‌పోర్టు అధికారి జొన్నలగడ్డ స్నేహజ, సీఎంఓ అధికారి అజిత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

### సీఎం రేవంత్ రెడ్డి వర్సెస్ కేటీఆర్ నాటకీయ మాటల తూటాలకు

## "తెలంగాణ రంగస్థలం"



"భారతదేశ ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీల స్వభావం అధికారంలో ఉన్నప్పుడు ఒక తీరు అధికారం కోల్పోయాక ఇంకో తీరు మాట్లాడడం సహజమే అయితే ప్రజలు, ఉద్యోగస్తులు రాజకీయ పార్టీల పట్ల ఎప్పటికప్పుడు చైతన్యం పొందుతూ, గత అధికారం లో ఉన్న పార్టీ హ్యాండ్ ఇచ్చిన జ్ఞాపకాలను పదిల పర్చుకోవాలి, అప్రమత్తంగా ఉండాలి, ఆ పార్టీ ప్రతి పక్షంగా టక్కరి మాటలతో మరలా అధికారంలోకి రావడం కోసం బురిడీ మాటలతో ముందుకు వస్తారు , అధికార మార్పిడి జరుగుతూనే ఉంటుంది. అధికారం కోసం, అందమైన ఆకర్షణీయ ఉపన్యాసాలు దంచుతూ ఉంటారు . తెలంగాణా లో ప్రస్తుత రాజకీయ సమీకరణాలు అలానే కొన సాగుతున్నాయి ప్రస్తుతం అధికార పార్టీ కాంగ్రెస్, ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీలు ఒకరిపై ఒకరు మాట్లాడుకుంటున్న విమర్శల పరంపర, మాట్లాడే బాషా పై తెలంగాణ సమాజం, ప్రజల్లో సర్వత్రా ఆసక్తి చోటు చేసుకుంటుంది. ఏకంగా సీఎం నే ప్రతిపక్ష పార్టీ నాయకులు కేటీఆర్ నాలుక చీరేస్తాడట, ఢిల్లీకి వెళితే అప్పుడు పుట్టక సీఎం రేవంత్ రెడ్డి ని చెప్పుల దొంగా చూస్తున్నారు! వీళ్ల ఇద్దరి పట్ల ప్రజలు ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలనాయకులు పరిశీర కూడా జాగ్రత్త గా ఉండాలి లేకుంటే ప్రజలు,ఉద్యోగసంఘాల మధ్య విద్వేష భావన కొనసాగుతుంది, రాజకీయ చదరంగం లో పావులుగా మిగిలి పోవాల్సిందే అనే అనుమానాలకు తావిస్తోంది.



- కేటీఆర్ కెసిఆర్ జైలు ఊచలు లెక్కబెట్టించడం అంటుంచుతే, సీఎం రేవంత్ రెడ్డి నాలుక చీరేస్తా నంటున్న కేటీఆర్ మాటలు హాట్ టాపిక్ అవుతున్నాయి
- ఉద్యోగుల పై ప్రభుత్వాల వైఖరి శరా మామూలే
- స్వీయ నియంత్రణ ఉద్యోగాలకేనా! రాజకీయ నాయకులకు లేదా?
- ధర్నా చౌక్ ను ఎత్తేసిన బిఆర్ఎస్ ఇప్పుడు ధర్నాలు చేస్తోంది

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో మీడియాతో తెలంగాణ

## ఆత్మగౌరవమ్మును కించపరిచేలా వ్యాఖ్యానించారు సరైనది కాదు

### టిపిటిఎఫ్ ఇల్లందు మండల శాఖ



**తొలిసమయం, ఇల్లందు.మే, 07.**
ఉద్యోగులు తెలంగాణ ప్రజలకు వ్యతిరేకం కాదు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఢిల్లీలో మీడియాతో తెలంగాణ ఆత్మగౌరవమును కించపరిచేలా వ్యాఖ్యానించారు ఇలాంటి వ్యాఖ్యలు సరైనది కాదని టి పి టి ఎఫ్ ఇల్లందు మండల శాఖ ఖండిస్తున్నది. ఉద్యోగస్తులు అభివృద్ధిని అడ్డుకుంటున్నారనే విధంగా వ్యాఖ్యానించడం సరి అయింది కాదు ఉద్యోగస్తులు ప్రభుత్వములో అంతర్భామ్ మాత్రమే ప్రజల చేత ఎన్నుకోబడిన పరిపాలన దిశగా సాగాలి అలాంటి ప్రభుత్వానికి ఇలాంటి నిందలు వేయడం సరి అయింది కాదు. ఉద్యోగస్తులు యొక్క జిపిఎఫ్ ,టిజిఎల్ఐసి లో దాచుకున్న సొమ్మును ప్రభుత్వం తిరిగి ఇవ్వకుండా సంవత్సరాల్లో పెండింగ్ పెట్టి ఉంచి ఆ సొమ్ముతో ప్రభుత్వాలు నడిచే విధంగా ప్రభుత్వం కోరుకుంటుంది. ఉద్యోగస్తులు రిటైర్మెంట్ అయ్యి 30 సంవత్సరాల దాచుకున్న సొమ్మును అడిగితే ఆ సొమ్మును ప్రభుత్వం బోనస్ గా పరిగణిస్తుంది. ఉద్యోగస్తులు ఉద్యమాలు చేస్తున్నారు అని ప్రజల్ని తప్పు తోవపట్టిస్తున్నారు గౌరవ ముఖ్యమంత్రి అసత్య ప్రచారం చేయటం సరైంది కాదు. ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలో పొందుపరిచిన డిమాండ్లు 57 అందులో 40 ఆర్థిక అంశాలు ప్రభుత్వం ఉద్యోగస్తులకు మొండి చేయి చూపిస్తుంది. ప్రభుత్వం ఆర్థికపరమైన దివాలా తీయడానికి కారణం పాలకులు మాత్రమే బాధ్యత వహించాలి ఉద్యోగస్తులు కాదు గౌరవ ముఖ్యమంత్రి బాధ్యత రహితంగా వ్యాఖ్యానించడం సరి అయినది కాదు. సామాన్య మధ్యతరగతి ఉద్యోగస్తులు భంగం కలిగించే విధంగా సరియైన పద్ధతి కాదు అని టి పి టి ఎఫ్ తెలియజేస్తుంది ఉద్యోగస్తులను బెదిరించి ప్రజల మధ్య ఉద్యోగుల మధ్య చిచ్చు పెట్టే విధంగా ఉండకూడదని తెలియజేస్తుంది. ఉద్యోగస్తుల యొక్క హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని అధ్యక్షులు బి వెంకట్రావు ప్రధాన కార్యదర్శి పి సర్వేశ్వరరావు టి పి టి ఎఫ్ ఇల్లందు మండల శాఖ .

# సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఘనంగా అల్లూరి సీతారామరాజు వర్ధంతి

### అడవిలో ఖనిజ దోపిడీ కోసమే - ఆపరేషన్ కగార్

**తొలిసమయం, ఇల్లందు.మే, 07.**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం,కొమరారంలోలి సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఘనంగా అల్లూరి సీతారామరాజు వర్ధంతిభద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు మండలం కొమరారం లో సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతి సభ ను ఘనంగా నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు విగ్రహం ముందు కొమరారం గ్రామ కార్యదర్శి మోతిలాల్ జెండా ఆవిష్కరణ చేయగా, మండల నాయకులు మూడు మాలు, జోగా క్రిష్ణ, ధర్మన్న, భద్రయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు, అనంతరం మూడు మాలు అధ్యక్షతన జరిగిన సభ లో సిపిఐ ( ఎంఎల్) న్యూడెమోక్రసీ గ్రామ కార్యదర్శి మోతిలాల్ మాట్లాడుతూ అల్లూరి సీతారామ రాజు గిరిజన ప్రజల కోసం, వారి హక్కుల కోసం, జల్, జమిన్, జంగిల్, ఇజ్జత్ హమారా అంటూ, బ్రిటిష్ దోపిడీకి వ్యతిరేకం గా, అడవిలో ఉండే అడవి బిడ్డలతో కలిసి వీళ్ళంబు లతో యుద్ధం చేసి, బ్రిటిష్ వాడిని అడవి నుండి తరిమి కొట్టడని, గంటం దొర, మళ్ళు దొర లతో కలిసి ఉద్యమం చేసి ప్రాణాలు అర్పించిన గొప్ప విప్లవ వీరుడు అని, నేడు కేంద్ర లో ఉన్న బీజేపీ ప్రభుత్వం అడవిలో ఉండే ఖనిజ సంపద ని బడా కార్పొరేట్ శక్తులకు, దోపిడీ దారులను అమ్ముకునేందుకు అడవిలో ఉండే గిరిజన ప్రజలని అడవి నుండి బలప్రయోగం ద్వారా అడవి నుండి గిరిజనులని వేరు చేస్తున్నారని, ఆదివాసీ ప్రజలని ఆపరేషన్ కగార్ పేరుతో హత్య లు చేస్తుందని, ఎన్కౌంటర్ ల పేరుతో ఆదివాసీలని అంతం చేస్తున్నారని, అడవిలో ఉండే ఆదివాసీ లను హననం చేసే ఆపరేషన్ కగార్ ని రద్దు చేయాలనీ, వెంటనే శాంతి చర్చలు నిర్వహించాలని - రాజ్యాంగం ఇచ్చిన జీవించే హక్కులని కాపాడాలని, పౌర సమాజం చేస్తున్న విజ్ఞప్తి ని ప్రభుత్వం ఆలోచన చేయాలనీ, సొంత పౌరులని, సొంత బిడ్డ లని చంపివేసి,జాతీయ జెండాలు ఎగుర వేసే కొత్త దేశభక్తి ని ప్రజలు అర్ధ%శీ% చేసుకోవాలని, గిరిజన బిడ్డ రాష్ట్రపతి ని చేసి గిరిజన చట్టం ను,




గిరిజన హక్కులని మంట గలిపే విధానాలకి వ్యతిరేకం గా ప్రజలు అల్లూరి సీతారామ రాజు స్ఫూర్తితో ప్రజలు పోరాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం న్యూడెమోక్రసీ మండల నాయకులు మూడు మాలు, జోగా క్రిష్ణ, పి ఓ డబ్ల్యు నాయకులు బయ్యా పుణ్యవతి,సపవత్ కౌసల్య, ఏఐకేఎంఎస్ నాయకుడు అవుదొడ్డి వెంకన్న, జోగా రామయ్య కాంపాటి ధర్మయ్య, భద్రయ్య, పాపన్న, రాంచంద్,ఎలిమిశెట్టి వెంకటయ్య, కౌసల్య, మూడు రాములు, కిషన్,జోగా బుచ్చయ్య,గుగులోత్ బిచ్చ, బాబు, అల్లం వెంకన్న, దారావత్ రమేష్ బచ్చల గంగన్న,తదితరులు పాల్గొన్నారు

# మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె వాల్ పోస్టర్ విడుదల

### సిఐటియు ఇల్లందు బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో కోయగూడెం ఓసి నందు

**తొలిసమయం, ఇల్లందు.మే, 07.**
ఈ రోజు సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) ఇల్లందు బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో కోయగూడెం ఓసీ నందు మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె వాల్ పోస్టర్ విడుదల చేయటం జరిగింది. ఈ సందర్భంగా పిట్ మీటింగ్ బ్రాంచి కార్యదర్శి ఎం డి అబ్బాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత చట్టబద్ధత కలిగినటువంటి 29 కార్మిక చట్టాలనురద్దు చేశారని వాటి స్థానే తెచ్చిన చట్టబద్ధతలేని 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, బొగ్గు పరిశ్రమను ప్రైవేటీకరణ, కాంట్రా క్టీకరణ చేయకూడదాని, కమర్షియల్ మైనింగ్ రద్దు చేసి ప్రభుత్వం ఆధ్వర్యంలో నడపాలి, సింగరేణికి కొత్త బ్లాకులు కేటాయించి,బొగ్గును సింగరేణి సంస్థ ద్వారా తీయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ రంగ పరిశ్రమల పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియ రద్దుచేయాలని. కోల్ ఇండియా నుండి సింగరేణి బొగ్గు పరిశ్రమను విడగొట్టే ఆలోచన మానుకోవాలి. కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని. కాంట్రాక్ట్




కార్మికులకు చట్టబద్ధ హక్కులు కల్పించాలని. కాంట్రాక్ట్ కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యా వైద్యం అందిం చాలని. తదితర డిమాండ్ల సాధన కోసం సింగరేణిలోని సంఘటిత అసం ఘటిత రంగ కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ వరంగంటి రాజమొగిలి, ఆర్ బీ జనార్ధన్ రాజు, ఎం డి అబ్బాస్ సిరాజ్ అహ్మద్, కడుదల వీరన్న, ఈసం నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బకి దెబ్బ తీసిన భారత సైనికులకు సెల్యూట్ : ఆళ్ళ మురళి



**తొలిసమయం, కొత్తగూడెం మే 07 :**
బుధవారం భారత ఆర్మీ అమలు చేసిన ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తాన్‌లో ఉన్న 9 ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేయడం భారత ప్రజలందరికీ గర్వకారణమని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి అన్నారు. దేశాన్ని కాపాడేందుకు ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న మన భారత ఆర్మీ జవాన్లకు ఆయన హృదయ పూర్వక అభినందనలు తెలిపి వారికి ఘనంగా సెల్యూట్ తెలిపారు. మన దేశ ఆర్మీ తలుచుకుంటే పాకిస్తాన్‌ను చీమల మాదిరిగా నలిపేయగలదన్న విషయాన్ని ఈ ఆపరేషన్ ద్వారా దేశ శత్రువులకు స్పష్టమైన సందేశం ఇచ్చిందన్నారు. ఏనాడు అనవసరంగా భారతదేశం వేరే దేశాలపైకి దాడి చేయలేదని అదే సమయంలో మన దేశంలో అమాయకుల పట్ల ముష్కరులు చేసే దాడులకు ధీటైన సమాధానం ఇవ్వడంలో వెనుకడుగు వేయదన్నారు. భారతదేశం మౌనంగా ఉందంటే అది బలహీనత కాదని మన సహనమన్నారు. పహల్గాం లాంటి ఘటనలు మళ్లీ తలెత్తే పరిస్థితి వస్తే, ఈసారి భారతదేశ ఆర్మీ చేతిలో పాకిస్తాన్ బలి అవ్వక తప్పదన్నారు. పాకిస్తాన్‌లో ఉన్న ఉగ్రవాద శిబిరాలకు ఇది గట్టి హెచ్చరిక అన్నారు.

## ఫేక్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

### మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్

**తొలి సమయం తొర్రూరు మే 7**
ఫేక్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ ఈ శాంతి కుమార్ అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కొంతమంది అగంతకులు ఫోన్ చేసి మీ మున్సిపల్ ఆఫీస్ నుంచి మాట్లాడుతున్నాం మీరు ట్రేడ్ లైసెన్స్ కట్టడం లేదు మీకు స్కానర్ పంపిస్తున్నాను ఈ స్కానర్ కి కట్టండి అని ఫేక్ కాల్స్ రావడం జరుగుతుందని కంప్లైంట్ రావడం జరిగింది కావున పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇటువంటి ఫేక్ కాల్స్ కి రియాక్ట్ కావద్దని అన్నారు అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి ఆన్లైన్ ద్వారా క్యూఆర్ కోడ్ పెట్టి మీ ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలని మున్సిపాలిటీ కార్యాలయంలో మీరు ఇంకా ట్రేడ్ లైసెన్స్ నమోదు చేయలేదని చెప్పడం జరుగుతుందని అపరిచిత వ్యక్తులు ఎవరు ఫోన్ చేసిన క్యూఆర్ కోడ్ పెట్టి ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలని అంటున్నారని కావున అపరిచిత వ్యక్తుల కాల్స్ కి రియాక్ట్ కావద్దని మీరు నేరుగా మున్సిపల్ కార్యాలయ సిబ్బంది ద్వారానే మీ యొక్క రిలేషన్స్ రెన్యువల్ చేసుకోవాలని ఎవరైనా అపరిచిత వ్యక్తులు కాల్ చేసి మిమ్మల్ని ఇబ్బంది పెడుతుంటే మున్సిపల్ కార్యాలయంలో గాని స్థానిక పోలీస్ స్టేషన్లో కంప్లీట్ చేయాలని మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ తెలిపారు

## ఏసిపి మాతృమూర్తి భౌతిక కాయానికి నివాళు లర్పించిన డిసిసి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**తొలిసమయం, ఇల్లందు.మే, 07.**
హనుమకొండ ఏసిపి బానోత్ నందిరామ్ మాతృమూర్తి బానోతు చిట్యాలి (90) అనారోగ్యంతో బుధవారం నాడు వారి స్వస్థలం కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో మరణించారు. వారి భౌతిక కాయాన్ని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించారు. వారి ఆత్మకు ప్రశాంతత చేకూరాలని, వారి కుమారులు భాను శ్రీను బానోత్ రాములు బానోతు లచ్చిరాం, బానోత్ నందిరాం ల కుటుంబాలను ప రామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. కన్నతల్లి లేని లోటు కుటుంబానికి ఎంతో తీవ్ర మనోవేదనకు గురిచేస్తుందని మల్లి బాబు యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భానోత్ నరసింహ నాయక్, భూక్య నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాద్, బానోతు లచ్చిరాం, దేరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్, భూక్యా వీరన్న, ధరావత్ రవి, బానోత్ లక్ష్మ, బంధువులు మరియు తదితరులు పాల్గొన్నారు

## వేములపల్లి గ్రామంలో భూభారతిపై దరఖాస్తుల స్వీకరణ



తొలి సమయం దంతాలపల్లి మే 7
దంతాలపల్లి మండలం వేములపల్లి గ్రామంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో భూభారతిపై దరఖాస్తులు స్వీకరించడం జరిగినది. ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ హాజరై దరఖాస్తులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ విజయవంతం

### పి టి ఎఫ్ ఇల్లందు మండల శాఖ



**తొలిసమయం, ఇల్లందు.మే, 07.**
ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని టి పి టి ఎఫ్ ఇల్లందు మండల శాఖ హర్షం వ్యక్తం చేసింది. పాల్గాంలో ఉగ్రముకలు పొట్టను పెట్టుకున్న 28 మంది కుటుంబాలకు న్యాయం జరిగిందని తెలిపారు. ఉగ్రవాదులు భారతదేశంలో తుడుచుకు పెట్టక పోవాలి ఉగ్రవాదం అంతం కావాలి ఉగ్రవాదుల్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ కు తగిన గుణపాఠం జరిగిందని టీపిటిఎఫ్ మండల అధ్యక్షులు బి వెంకట్రావు ప్రధాన కార్యదర్శి ఈ సర్వేశ్వరరావు కోరారు.

## బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**తొలి సమయం తొర్రూరు మే 7**
తొర్రూరు మండల కేంద్రం మరియు మున్సిపాలిటీ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా , మండల ముఖ్య సీనియర్ నాయకులు , వివిధ గ్రామాల మాజీ సర్పంచ్ లు ,మాజీ ఎంపీటీసీలు , పట్టణ వార్డు మున్సిపల్ కౌన్సిలర్లు వివిధ హోదాల్లో ఉన్నటువంటి బీఆర్ఎస్ పార్టీ ప్రజా నాయకులతో ఏర్పాటు చేసినటువంటి బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు

**ఈ సమావేశ ముఖ్య ఉద్దేశం :-**
రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని
ప్రతి ఒక్క ముఖ్య నాయకులకు కార్యకర్తలకు యూత్ విభాగానికి వచ్చే స్థానిక ఎన్నికల్లో గెలిపే దిశగా కష్టపడాలని ప్రతి ఒక్కరికి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టేకులపల్లి మండలంలో 90 ఎకరాలకు ఎల్టీఆర్ కేసు

**గిరిజనేతరులతో రాజీ కోసం రంగంలోకి దిగిన గిరిజన ప్రజా ప్రతినిధులు?**

**ఎల్టీఆర్ కేసు రాజీ పడాలి లేదంటే మీ అంతు చూస్తామంటు బెదిరింపులు**



**తొలిసమయం, భద్రాద్రి కొత్తగూడెం మే 07 :** టేకులపల్లి మండలంలోని కొప్పురాయి రెవెన్యూ గ్రామం ఒక మారుమూల ఏజెన్సీ ప్రాంతం. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని అనేక ఏజెన్సీ గ్రామాలలాగే కొప్పురాయి ప్రాంతం కూడా నేతల దయా దాక్షిణ్యాల కోసం ఎదురు చూస్తున్నది. ఎన్నికలప్పుడు తప్ప అధికారులు, నాయకులు దృష్టి పెట్టని ఆదివాసి ప్రాంతాల్లో ఒకటి. ఈ ప్రాంతంలోకి ఎనభయ్యో దశకంలో ఆంధ్రకు చెందిన గుంటూరు ప్రాంతం నుండి అగ్ర వర్ణానికి చెందిన వారు వలస వచ్చారు. అమాయక ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వందల ఎకరాల రెవెన్యూ భూములను వారి కబంధ హస్తాల్లోకి తీసుకున్నారు. అడిగేవారు లేకపోవడంతో మరో అగ్ర వర్ణానికి చెందిన కుటుంబాలను కూడా కొప్పురాయి ఏజెన్సీ ప్రాంతానికి ఆహ్వానించి ఇప్పటి వరకూ సుమారు నాలుగు వందల ఎకరాల వ్యవసాయ భూములను గిరిజన చట్టాలను ఉల్లంఘించి తమ స్వాధీనంలోకి తెచ్చుకున్నారు. తరతరాలుగా ఈ ప్రాంతంలోనే పుట్టి పెరిగిన ఆదివాసీలకు పట్టుమని ఐదెకరాలకు కూడా పట్టాలు లేకుండా జీవిస్తుండగా ఎనభయ్యో దశకంలో వలస వచ్చిన రెండు అగ్రవర్ణ కుటుంబాలకు వారితో పాటు వచ్చిన వారి బంధువర్గాలకు ఒక్కొక్కళ్ళకు ఇరవై ఎకరాలకు పట్టాలు కలిగి ఉండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. రెవెన్యూ అధికారుల సహాయంతో ఆదివాసీ చట్టాలకు తూట్లు పొడిచి పట్టాలు పొందడమే కాకుండా అక్కడే పుట్టిపెరిగిన గిరిజనులు అడవికి వెళ్లే దారులను సైతం మూసి ఆదివాసీలపై దౌర్జనానికి దిగుతున్నారు. మామిడి, జామాయిల్ సాగు చేస్తూ కోట్ల రూపాయలు గడిస్తున్నారు. వారి స్వాధీనంలో ఉన్న భూములలో నుండి ఆదివాసీలు నడవడానికి కూడా అనుమతించని అరాచక భూస్వామ్య వ్యవస్థ కొప్పురాయి రెవెన్యూ ప్రాంతంలో వెళ్ళూనుకుంది. గిరిజనులకు చెందవలసిన వందల ఎకరాలను ఆక్రమించుకుంటూ వారిపైనే దౌర్జన్యాలకు దిగుతున్న అగ్ర వర్ణ గిరిజనేతరులపై ఆదివాసులు కన్నెర్ర చేశారు. కొత్తగూడెం ఆర్డీఓ కార్యాలయంలో ఎల్టీఆర్ కేసు నమోదు చేయాలని పదకొండు కుటుంబాలపై ఫిర్యాదు చేయడంతో అందరికీ నోటీసులు వచ్చాయి. దీంతో బెంబేలెత్తిన గిరిజనేతరులు రాజీ ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ అన్యాయపు రాజీ ప్రయత్నంలో గిరిజన ప్రజా ప్రతినిధులు, ఆదివాసి కుల పెద్దలే ప్రముఖ పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం.

**రాజీ పడాలని ఒత్తిడి చేస్తున్నారు: ఎల్టీఆర్ ఫిర్యాదు దారులు**

ఈ కేసును వాపస్ తీసుకోకపోతే గ్రామంలో కొంతమంది అధికార పార్టీకి చెందిన మా గిరిజనులను మా పైకి ఉసుకూలిపి మమ్మలను గ్రామ బహిష్కరణ చేస్తామని అంటున్నారని కన్నీరు మున్నీరు అయ్యారు. భారత రాజ్యాంగంలో గిరిజనలకు కల్పించిన హక్కులు, చట్టాలను రక్షించాల్సిన అధికార పార్టీ నాయకులే ఈ గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ ఎల్టీఆర్ కేసు పెట్టిన గిరిజనులను భయపెడుతూ వందలాది ఎకరాలు ఆక్రమించుకున్న గిరిజనేతరులకు గిరిజన నాయకులే వత్తాసు పలకటం తగదన్నారు. ఇది జాతి ద్రోహం అని, తల్లి పాలు తాగి రొమ్ము గుద్దడం అంటే ఇదే అన్నారు. గిరిజన చట్టాలపై పోరాటం చేస్తున్న మాకు వీరి వల్ల ప్రాణహాని ఉందని తెలిసి కూడా పోరాడుతున్నామని ఇది కేవలం భూపోరాటమే కాదని గిరిజనుల ఆత్మగౌరవానికి సంబంధించిన పోరాటమని ఇందులో తమ ప్రాణాలు సైతం పణంగా పెట్టడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. గిరిజన సంఘాలు, మేధావులు మీడియా గిరిజనులకు అండగా ఉండాలని కోరారు.

# ఆన్లైన్ బెట్టింగుల పేరుతో అత్యాశకు పోయి ఊబిలో చిక్కుకోవద్దు

**సులభంగా లోన్లు ఇస్తున్నారని ఆశపడి ఆన్లైన్ లోన్ యాప్ ల వలలో పడొద్దు**

**ఈజీ మనీకి అలవాటు పడి ఆన్లైన్ బెట్టింగ్,గేమింగ్,లోన్ యాప్‌ల**

**వలలో చిక్కుకొని యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 7** సులభంగా డబ్బు వస్తుందని ఆన్లైన్ బెట్టింగులు,గేములు,పేకాట,స్టాక్ మార్కెట్ ట్రేడింగులకు అలవాటు పడి సంపాదనంతా పోయి ఎంతోమంది అప్పుల పాలవుతున్నారని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఈ రోజు ఒక ప్రకటనలో తెలిపారు. ఒకసారి కొంత మొత్తంలో డబ్బు రాగానే ఆన్లైన్ బెట్టింగ్,రమ్మి వంటి ఆటలు మంచి ఆదాయ మార్గమని యువత భావిస్తున్నారని అన్నారు. మొదట్లో కొద్దిపాటి లాభాలు రాగానే కూర్చున్న చోటే పెద్ద మొత్తంలో డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో ఎంతోమంది ఆన్లైన్ బెట్టింగులు, గేములకు బానిసలుగా మారారని తెలిపారు. యువత మాత్రమే కాకుండా రిటైర్ అయిన ఉద్యోగులు,పెద్దవాళ్లు కూడా ఆన్లైన్ జూదం,గేమ్స్ బారినపడి అప్పుల ఊబిలో కూరుకుపోయి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. అప్పుల బాధలు తట్టుకోలేక ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని తెలిపారు.ఆన్లైన్ గేములు ముందుగానే ప్రోగ్రామింగ్ చేసి ఉంటాయనే విషయాన్ని గ్రహించలేక అనేక మంది మోసపోయి తమ డబ్బులను పోగొట్టుకుం టున్నారని తెలిపారు.



**లోన్ యాప్ లతో అప్రమత్తంగా ఉండాలి**

మనకు అవసరం ఉన్నా,లేకున్నా నిమిషాల్లోనే అప్పులు ఇస్తామంటూ వస్తున్న ఆన్లైన్ లోన్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు.సులువుగా తమ ఖాతాలోకి సొమ్ము వస్తుందని లోన్ యాప్ ల నుండి అప్పులు చేసి ఆన్లైన్ బెట్టింగుల్లో,జూదంలో పోగొట్టుకుంటున్న వారి సంఖ్య రోజు రోజుకి పెరుగుతుందని తెలిపారు.ఆన్లైన్ లోన్ యాప్ ల ద్వారా అప్పులు ఇచ్చే కంపెనీలు,అప్పు తీసుకున్న వారి వ్యక్తిగత వివరాలన్నీ సేకరించి వారి వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నాయని తద్వారా అమాయకులు ఆత్మహత్యలకు కూడా పాల్పడు తున్నారని అన్నారు.కావున తల్లీదండ్రులు తమ పిల్లల దైనందిన కార్యకలా పాలను నిత్యం గమనిస్తూ ఉండాలని ఎస్పీ ఈ సందర్భంగా సూచించారు. బెట్టింగ్ యాప్ లలో లాభాలు వస్తాయన్నది భ్రమ అని గ్రహించాలన్నారు. ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లు వాడితే చట్ట ప్రకారం శిక్ష తప్పదని,బాధితులపైనా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలియజేసారు. ఎవరైనా ఆన్లైన్ ద్వారా గానీ,నేరుగా గానీ బెట్టింగులకు పాల్పడుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.

## అన్నపురెడ్డిపల్లిలో శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి

# దేవాలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే జారె**



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 7** అశ్వారావుపేటనియోజకవర్గంఅన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయానికి రాష్ట్ర ప్రభుత్వం నూతన చైర్మన్‌గా నియమించిన మల్లెల నరసింహారావు ప్రమాణ స్వీకారోత్సవం ఆలయంలో ఘనంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ తో పాటు పాలకవర్గాన్ని ప్రత్యేకంగా అభినందిస్తూ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తుందని నూతన చైర్మన్ నరసింహారావు సారథ్యంలో దేవస్థానం మరింత అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు కార్యక్రమానికి మండల స్థాయి ప్రజాప్రతినిధులు దేవాదాయ శాఖ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తజనసమూహం పెద్ద సంఖ్యలో హాజరయ్యారు...

# ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రెసిడెంట్ గా సుధాకర్ ను నియామకం

**నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు మంగళం పెల్లి హుస్సేన్**

**తొలి హైదరాబాద్ డెస్క్ ఏప్రిల్ 07:** బుధవారం నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ అఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్ నియామక పత్రం సర్టిఫికెట్ ఐడి కార్డు ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో కమిటీల ఆధ్వర్యంలో మానవ హక్కుల చట్టాలు అవగాహన సదస్సు కార్యక్రమాలు నిర్వహిస్తూ బాధ్యత నడుచుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ నాకు అవకాశం ఇచ్చిన కమిటీ సభ్యులకు అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ సార్ కీ ప్రత్యేక అభినందనలు తెలియడం జరిగింది



# పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పై నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి అభిమానాన్ని చాటిన సందీప్

**తొలి సమయం కొడకండ్ల మే 7**



కుమారుడి నాలుగు నెలల శుభవేళలో జై ఝున్సమ్మ' జై యశస్వినమ్మ, అంటూ నేతపై అభిమానాన్ని చాటిన యువ నాయకుడు సందీప్.పాలకుర్తి నియోజకవర్గం కొడకండ్ల మండలానికి చెందిన కాంగ్రెస్ యువజన నాయకుడిగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న తీగల సందీప్ తన కుమారుడి నాలుగు నెలల పుట్టినరోజు సందర్భంగా, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రెడ్డి పై తన అభిమానాన్ని వినూత్నంగా వ్యక్తీకరించారు..తన చిన్నారి పుట్టిన నాలుగు నెలల వేడుకను ప్రత్యేకంగా నిర్వహించిన సందీప్, ఓ తెల్లటి ఫ్లాట్‌పై పప్పులతో రూపొందించిన “జై ఝున్సమ్మ” “జై యశస్వినమ్మ” అనే అక్షరాలతో అలంకరించి, బాబు పక్కనే “4” అంకెను ఏర్పరిచారు. పక్కన పచ్చి గడ్డి, వేరుశెనగలు, దివి ఆకులతో రైతు జీవన శైలిని ప్రతిబింబించేలా బాబును సంప్రదాయ దుస్తుల్లో పడుకోబెట్టడం జరిగింది..ఈ సందర్భంగా సందీప్ పంపిన సందేశంలో,“మా బాబు పుట్టిన నేటికి 4 నెలలు పూర్తయ్యాయి... తమరు అంటే అభిమానం... అమ్మ బాబు ని ఆశీర్వదించండి అమ్మ...” అంటూ భావోద్వేగాన్ని వ్యక్తపరిచారు. పార్టీ నాయకురాలిపై తనకున్న గౌరవాన్ని, అభిమానాన్ని ఈ ప్రకటన ద్వారా మరోసారి చాటారు..ఈ వినూత్నమైన ప్రచారం సామాజిక మాధ్యమాల్లో మంచి స్పందన పొందుతోంది. పలువురు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు సందీప్ నిభద్ధతను అభినందిస్తున్నారు.ఇది కేవలం కుటుంబ వేడుక మాత్రమే కాక, నేతపై ఉన్న భక్తి, పార్టీకి ఉన్న విధేయతను తెలిపే అద్భుత ఉదాహరణగా నిలిచింది..యశస్విని ఝాన్సమ్మ”పై అభిమానాన్ని ఇలా ప్రదర్శించడం పార్టీలో స్ఫూర్తిదాయకంగా మారుతుంది, అని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు..

# మండల పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిఎస్పి

**తొలి సమయం భద్రాది కొత్తగూడెం జిల్లా మే 7**



లక్ష్మీదేవి పల్లి మండల పోలీసు స్టేషన్‌ను కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ బుధవారం రోజు ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని ఎస్సై రమణ రెడ్డి నీ ఆదేశించారు. అలాగే స్టేషన్ పరిసరాలను పరిశీలించి సీజ్ చేసిన వాహనాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీసులు విధి నిర్వహణలో ముందుండాలన్నారు. బ్లూ కోర్ట్ సిబ్బంది ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని మండలం మొత్తం తిరుగుతూ అసాంఘిక కార్యకలాలపై దృష్టి సాధించాలని ఆదేశించారు. అనంతరం మండలంలోని వేపలగడ్డ గ్రామంలో సైబర్ జాగృతి కార్యక్రమంలో పాల్గొని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సర్కిల్ సీఐ రాయల వెంకటేశ్వర్లు లక్ష్మీదేవిపల్లి ఎస్ఐ రమణారెడ్డి, ప్రొబిషనరీ ఎస్సై విజయసింహారెడ్డి.పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు పేదలకు పారదర్శకంగా అందిస్తాం ఎమ్మెల్యే జారె

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 7**



అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలంలోని మంగయ్య బంజర గ్రామంలో పేదలకు ఆవాసం కల్పించాలన్న సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన ఇళ్లకు శంకుస్థాపన కార్యక్రమం ఎమ్మెల్యే జారెఆదినారాయణ చేతుల మీదుగా విజయవంతంగా జరిగిందిఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందన్నారు ఇందిరమ్మ ఇళ్లతోపాటు ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత పాటిస్తూ అన్ని వర్గాల అభివృద్ధికి పెద్దపీట వేస్తామని తెలిపారు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను పాటిస్తూ ప్రజల హక్కుల కోసం తమ పోరాటం కొనసాగుతుందని ప్రతి లబ్ధిదారునికి న్యాయం జరిగేలా చూడటం తన ప్రాధాన్య లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సంధ్యారాణి , ఎంపీడీవో అశోక్ కుమార్ , హౌసింగ్ జేఈ జి రాము మండలఅధికారులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు ఇందిరమ్మండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# మహిళల రక్షణ కొరకు ప్రత్యేక చొరవ చూపాలి

**పట్టణ సీఐని అభినందించిన దిశ ప్రొడక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు**

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 7**



భద్రాచలంమహిళల రక్షణ కోసం ప్రత్యేక చొరవ చూపాలని యువతులను వేధిస్తున్న వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మి కోరారు. బుధవారం భద్రాచలం పట్టణ నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన నాగరాజుని ఆ సంఘం ఆధ్వర్యంలో కలిసి శాలువా కప్పి అభినందించి అభినందించి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పూజల లక్ష్మి మాట్లాడుతూ దక్షిణ భారతంలోనే దివ్య క్షేత్రంగా ఉన్న భద్రాచలంలో ఇటీవల కాలంలో అసాంఘిక కార్యక్రమాలు సైతం పెరుగుతున్నాయని అన్నారు. నాలుగు రాష్ట్రాలకు సరిహద్దు ప్రాంతంగా ఉండటం వల్ల చత్తీస్గడ్ ఒరిస్సా రాష్ట్రాల నుండి గంజాయి అక్రమంగా భద్రాచలం నుండి తరలి వెళ్తుందని అటువంటి గంజాయి మత్తు పదార్థాలకు యువత బానిసలు అవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. యువత మత్తు పానీయాలకు బానిసలు కాకుండా అవగాహన సదస్సు నిర్వహించాలని నిఘా పెంచాలని కోరారు. అదేవిధంగా యువతులకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ సెమినార్లు నిర్వహించాలని సూచించారు. పట్టణ వ్యాప్తంగా శివారు కాలనీలలో నైటు నిఘాను పెంచి ప్రజలకు ధైర్యాన్ని కల్పించాలని ఈ సందర్భంగా సిఐ నాగరాజు ని పూజల లక్ష్మి కోరారు. దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు బివి రాజు ఉపాధ్యక్షురాలు కళ్యాణిల ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా అనేక రూపాలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఒంటరి మహిళలకు కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తున్నామని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో స్రవంతి జిల్లా కమిటీ సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు

## సీఎం రేవంత్ రెడ్డి వర్సెస్ కేటీఆర్ నాటకీయ మాటల తూటాలకు

# “తెలంగాణ రంగస్థలం”

- కేటీఆర్ కెసిఆర్ జైలు ఊచలు లెక్కబెట్టించడం అంటుంచుతే సీఎం రేవంత్ రెడ్డి నాలుక చీరేస్తా నంటున్న కేటీఆర్ మాటలు హాట్ టాపిక్ అవుతున్నాయి
- ఉద్యోగుల పై ప్రభుత్వాల వైఖరి శరా మామూలే
- స్వీయ నియంత్రణ ఉద్యోగాలకేనా! రాజకీయ నాయకులకు లేదా?
- ధర్నా చౌక్ ను ఎత్తేసిన బిఆర్ఎస్ ఇప్పుడు ధర్నాలు చేస్తోంది





“భారతదేశ ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీల స్వభావం అధికారంలో ఉన్నప్పుడు ఒక తీరు అధికారం కోల్పోయాక ఇంకో తీరు మాట్లాడడం సహజమే అయితే ప్రజలు, ఉద్యోగస్తులు రాజకీయ పార్టీల పట్ల ఎప్పటికప్పుడు చైతన్యం పొందుతూ, గత అధికారం లో ఉన్న పార్టీ హ్యాండ్ ఇచ్చిన జ్ఞాపకాలను పదిల పర్చుకోవాలి, అప్రమత్తంగా ఉండాలి, ఆ పార్టీ ప్రతి పక్షంగా టక్కరి మాటలతో మరలా అధికారంలోకి రావడం కోసం బురిడీ మాటలతో ముందుకు వస్తారు , అధికార మార్పిడి జరుగుతూనే ఉంటుంది. అధికారం కోసం, అందమైన ఆకర్షణీయ ఉపన్యాసాలు దంచుతూ ఉంటారు . తెలంగాణా లో ప్రస్తుత రాజకీయ సమీకరణాలు అలానే కొన సాగుతున్నాయి ప్రస్తుతం అధికార పార్టీ కాంగ్రెస్, ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీలు ఒకరిపై ఒకరు మాట్లాడుకుంటున్న విమర్శల పరంపర, మాట్లాడే బాషా పై తెలంగాణ సమాజం, ప్రజల్లో సర్వత్రా ఆసక్తి చోటు చేసుకుంటుంది. ఏకంగా సీఎం నే ప్రతిపక్ష పార్టీ నాయకులు కేటీఆర్ నాలుక చీరేస్తాడట, ఢిల్లీకి వెళితే అప్పులు పుట్టక సీఎం రేవంత్ రెడ్డి ని చెప్పుల దొంగలా చూస్తున్నారట! వీళ్ళ ఇద్దరి పట్ల ప్రజలు ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలనాయకుల పనితీరు కూడా జాగ్రత్త గా ఉండాలి లేకుంటే ప్రజలు,ఉద్యోగసంఘాల మధ్య విద్వేష భావన కొనసాగుతుంది, రాజకీయ చదరంగం లో పావులుగా మిగిలి పోవాల్సిందే అనే అనుమానాలకు తావిస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు, ఉద్యోగుల్లో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి, స్వీయని యంత్రణ ఉద్యోగస్తులకేనా, రాజకీయ నాయకులకు లేదా అనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి, ప్రజలకు ఇచ్చే పధకాలు పెన్షన్స్, ఉద్యోగుల సమస్యలకు ముడి పెట్టడం అంటే బోడి గుండుకు మోకాలికి ముడి పెట్టడం, ఒక రకంగా ఉద్యోగులకు ప్రజలకు మధ్య దూరం పెంచడానికి మాట్లాడిన మాటలుగా ఉద్యోగులు భావించే పరిస్థితులు స్పష్టంగా ఉన్నాయి.



**ఎడిటర్ వి. అయోధ్య రామయ్య.**

**వాస్తవమే గమ్యం!గమనం!!**

### ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపరిష్కారం, ప్రభుత్వ బాధ్యత కాని భారం అంటే ఎలా!

జీవితం మొత్తం ఉద్యోగం చేసి రిటైర్డ్ అయిన తర్వాత వాళ్ళ డబ్బులు వాళ్లకు ఇవ్వకపోతే వాళ్ళు పడే వేదన గురించి మాట్లాడాలి, చేతులు ఎత్తేయడం బాధ్యతల నుండి తప్పుకోవడమే అవుతుంది. విఆర్ఎస్ డబ్బులు ప్రభుత్వ ఇవ్వడం లేదు,జిపిఎఫ్ ఇవ్వరు, మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులు రావు కనీసం ఉద్యోగస్తులు సేవ్ చేసుకున్న డబ్బులకు భరోసా లేదు రిటైర్డ్ బెనిఫిట్స్ ఊసులే లేవు ఇలాంటి పరిస్థితుల్లో ఉద్యోగస్తులకు స్వీయ నియంత్రణ ఉండాలనడం విడ్డూరంగా ఉన్నది అనే విమర్శలు వస్తున్నాయి సీఎం రేవంత్ రెడ్డి పీఠం ఎక్కిన తొలినాళ్లలో ఆర్థికేతర సమస్యలు తీరుస్తాను తదుపరి ఆర్థిక సమస్యలు తీరుస్తానని తీపి కబురు చెప్పారు, చాలాసార్లు మంత్రుల సబ్ కమిటీ వేశారు ఓపిక లేని ఉద్యోగస్తులు ఇప్పుడు సతమతం అవుతున్నారు, రాష్ట్ర ప్రభుత్వం మన కుటుంబం బజారున పడెయ్యొద్దు అంటున్న సిఏం రేవంత్ రెడ్డి మాటలతో ప్రతిపక్షం బిఆర్ ఎస్ సంబురాలు ఎకశక్కాలు, ఇక ఇకలు పకపకల తో పండుగ చేస్తుంది

### అధికారంలో ఉన్నప్పుడు టిఆర్ఎస్ నిర్వాకం..

తెలంగాణ ఆత్మగౌరవ వేదిక ధర్నా చౌక్ ను ఎత్తి వేశారు. ఉద్యోగస్తులను ప్రగతి భవన్ దగ్గరికి రాకుండా కంచెలు వేశారు ఆర్టీసీ ఆస్తులను తెగ అమ్మే ప్రయత్నం చేసారు. రైతుబంధు బడా బాబుల బందుగా ప్రభుత్వఖజానా దోచి పెట్టారు, దళిత బంధు బీసీ బందులు అడ్డగోలు బందులు మిగిలాయి. దొరికినోడికే దొరికాయి, వెరసి అభివృద్ధి పేరున ప్రాజెక్టుల రిడిజైనింగ్ పేరుతో ఆస్తులు పోగేసు కున్నారు.కార్ రేస్, కాళేశ్వరం స్కాం, ఫోన్ ట్యాపింగ్, ధరణి మాయలు ఏకరువు పెట్టి కాంగ్రెస్ అధికారం లోకి ఒచ్చింది,దోపిడీ చేసిన సొత్తు ను రికవరి చేపిస్తాను, గత పాలకులను జైలు ఊచలు లెక్క బెట్టిస్తాను అన్న సి ఏం రేవంత్ రెడ్డి వర్సెస్ కల్వకుంట్ల ఫ్యామిలీ భూతులు తిట్ల పురాణానికి తెలంగాణా సమాజం భలే వేదిక అయ్యింది తప్ప కాంగ్రెస్ పార్టీ గుణాత్మక మార్పుపై ప్రజల్లో భ్రమలు సన్నగిల్లాయి, సి ఏం రేవంత్ రెడ్డి తన స్థాయినిదిగదార్చుకోవడంతో పాటు, కాంగ్రెస్ పార్టీపై భ్రమలు తొలిగాయి అనే సాంకేతాలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి బిజెపికి తెలంగాణ లో లైన్ క్లియర్ అవుతోంది అనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి...

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101